# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 07 జులై, 2026 | పేజీలు :08


## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

### కలెక్టర్ చిత్రా మిశ్రా



**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యమిచ్చి.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 169 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 67, కరీంనగర్ నగరపాలికకు 54 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు

### పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల ప్రభుత్వ లక్ష్యం

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/గంగాధర:** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం గంగాధర ప్రజా కార్యాలయంలో గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని రానున్న రోజుల్లో మరో 2 వేల ఇండ్లను మంజూరు చేస్తామని ఇండ్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడివో దమ్మని రాము, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంత్రి మహేందర్, సర్పంచ్ దూలం కళ్యాణ్, బీర్ల ఆనందం, సాగి అజయ్ రావు, దూలం వీరేశం, అత్తాపురం తిరుపతి, రాచమల్ల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు కదారి కనుకయ్య, రేండ్ల రాజిరెడ్డి, గుండవేణి తిరుపతి, ఆరే రాజేశం, వేముల అంజి, బైరిశెట్టి సంపత్, దాతు అంజి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



### ప్రణాళిక ప్రకారం చదవాలి..

# ఉన్నత స్థానాలకు ఎదగాలి



### మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్


**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలనీ ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని టీజీ టీడబ్ల్యూ యూ ఆర్జేసీ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు సిద్ధం చేసిన అన్నం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు భోజనం చేస్తుండగా, వారితో జిల్లా కలెక్టర్ కూర్చొని.. మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం కోడిగుడ్లు, పాలు, ఇతర పదార్థాలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ చూపి .. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత స్థానాలకు ఎదగాలని పేర్కొన్నారు.

### అర్హులకు, అర్హులైన పేదలకు

# ఇందిరమ్మ ఇండ్లు చేయాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న మహా ధర్నాకు సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు శనిగరపు చంద్రశేఖర్ లు హాజరు కావడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలకు స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అలాగే ఎలాంటి స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని చెబుతూనే మరోవైపు ఇందులేని పేదల గుడిసెలు వేసుకుంటే కాంగ్రెస్ వాటిని తొలగించడం దుర్మార్గమైన చర్య అని దీనిపైన రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టడం ముట్టడి జరిగిందని అన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం / కొత్తపల్లి :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 14వ డివిజన్ పరిధిలోని చింతకుంటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. కొత్తపల్లి మండలం మాజీ వైస్ ఎంపిపి భూక్యా తిరుపతి నాయక్‌తో కలిసి స్థానిక కార్పోరేటర్ గడ్డి ప్రదీప్ లబ్దిదారులకు ఈ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అ ఆనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులపాలై బాధపడుతున్న వారి కుటుంబాలను ప్రభుత్వపరంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారని ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా నష్టపోకుండా ఉండడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## 15వ వార్డులో వన మహోత్సవం

**ప్రజాపక్షం/జమ్మికుంట :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో కేశవాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర జరుగు ప్రాంతంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పాతకాల మౌనికఅనిల్‌తో కలిసి చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి డివిజన్‌లో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని వార్డు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తప్పిని సరిగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాని సంరక్షణ చేపట్టాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ స్వరూప, అంగన్వాడీ టీచర్ శివభారతి, ఆశా వర్కర్ స్వప్న రమేశ్, సతీష్, సురేశ్, అంజి, కమలాకర్, అజయ్, సాయికిరణ్, నందు, రాజు, రమేశ్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/జమ్మికుంట :** స్వర్గీయ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజేపి పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గాంధీచౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా దేశంలో ఒకే రాజ్యాంగం కోసం ఆయన పోరాడారని తన జీవితం ఫణంగా పెట్టారని ఆయన సేవలను కొనియాడారు. మోడీ నాయకత్వంలో మనం కోల్పోయిన భారత సంస్కృతి సంప్రదాయాలు, విశ్వాసాలు ఆలయాలు ఒక్కొక్కటిగా పునరుద్ధరిస్తూ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జ్లిలా అధ్యక్షులు ఆకుల రాజేందర్, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ మాజీ చైర్మన్ కౌన్సిలర్ శ్రీలం శ్రీనివాస్, నాయకులు టంగుటూరి రాజ్‌కుమార్, బచ్చు శివకుమార్, కొమ్ము అశోక్, ఊడుగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం ఎంపిడిఒగా ప్రవీణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా ప్రవీణ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో సురేష్ కమాన్‌పూర్ బదిలీ అయ్యారు. ధర్మారం మండలంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ డిప్యుటేషన్‌పై ముత్తారానికి రాగా,కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## ఇసుక మాఫియాకు కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ సర్కార్



**ప్రజాపక్షం/జమ్మికుంట:** ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందడమే కాకుండా ఇసుక మాఫియాకు కొమ్ము కాస్తుందని బిజేపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆరోపించారు. స్థానిక గాంధీచౌక్‌లో ఒకరోజు నిరసన దీక్షా కార్యక్రమాన్ని బిజేపి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పట్టణానికి 10 కి.మీ దూరంలో ఉన్న మానేరు వాగు నుంచి ఇసుక ప్రజలకు రూ.1800కే దొరికేదని కానీ కాంగ్రెస్, బిఆర్ఎస్ వైఖరి వల్ల నేడు రూ.7 వేలకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండకుండా ముఖం చాటేస్తున్నాడని ఇసుక మాఫియాతో కుమ్మక్కయ్యారని వారు ఆరోపించారు. గత ప్రభుత్వం ఇసుకను విచ్చలవిడిగా దోపిడీ చేసిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పని చేస్తుందని దానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో కుమ్మక్కయ్యారని అందుకే ఎమ్మెల్యే నోరు మెదపడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కనుమల్ల విజయ, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ శ్రీలం శ్రీనివాస్ బిజేపి నాయకులు టంగుటూరు రాజ్ కుమార్, బచ్చు శివకుమార్, కొమ్ము అశోక్, ఉడుగల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



**ప్రజాపక్షం/వీణవంక :** చల్లూరు పిహెసీలో ఖాళీగా ఉన్న ఫార్మసిస్ట్‌తో పాటు మూడు ఏఎన్ఎం పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి రవియాదవ్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ బృందం స్థానికి ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ప్రైమరీ హెల్త్ సెంటర్‌లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఏ విధంగా పేద ప్రజలకు వైద్యాన్ని అందజేస్తారని ప్రశ్నించారు. చల్లూరులో గత రెండు సంవత్సరాలుగా ఫార్మసిస్టు లేకుండా హాస్పిటల్ నడుస్తుందని ముగ్గురు ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని హెడ్ నర్సు మరో ముగ్గురు డిప్యూటేషన్ల మీద ఇక్కడ నుంచి వేరే హాస్పిటల్ వెళ్లి పని చేస్తున్నారని అన్నారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ మండల నాయకులు సాల్మన్, బల్ల అజయ్, పోలు గణేశ్, రాగుల వినయ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ల ఫోన్‌ల కొనుగోలు టెండర్ రద్దుకు సిపిఎం వినతి



**ప్రజాపక్షం/కరీంనగర్:** కార్పొరేటర్లకు, కో ఆప్షన్ సభ్యులకు ఫోన్ కొనుగోలు కు రూ.28 లక్షల రూపాయల టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ కొలగాని శ్రీనివాసులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గుడికందుల సత్యం మాట్లాడుతూ ప్రజలు నీటి పన్ను, చెత్త పన్ను, ఇంటి పనుల ద్వారా చెల్లించిన డబ్బులతో కార్పొరేటర్లకు మొబైల్ కొనుగోలు చేయడమేంటని ప్రశ్నించారు. కార్పొరేటర్లకు ఇన్నోవా కొనుగోలు చేయడానికి స్తోమత ఉన్న కార్పొరేటర్లకు సెల్ పోన్ కొనుక్కోలేరా..? అని ప్రశ్నించారు. సెల్ పోన్ల టెండర్లు రద్దు చేసే అంతవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయికంటి శ్రీనివాస్, ఆర్. శ్రీనివాస్, డి.శ్రీకాంత్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ ఏర్పాటు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఆధ్వర్యంలో రౌండ్ టేబ్ సమావేశాన్ని స్థానిక ముకుంద లాల్ విశ్వ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం, లంబాడి హక్కుల ఐక్యవేదిక నాయకులు లక్పతి నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, టిఆర్ఎస్ గిరిజన విభాగం నాయకులు భూక్య తిరుపతి నాయక్, సంతోష్ నాయక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎస్సీ బీసీ మైనారిటీలకు గురుకులాలు ఉన్నాయని గిరిజన బాలికల పట్ల వివక్ష చూపడం సరైన కాదని అన్నారు. వివిధ గ్రామాల్లోని, తండాల్లోని నివసిస్తున్న గిరిజనవాసులు పట్టణానికి 30 సంవత్సరాల క్రితమే వచ్చి స్థిరపడ్డారని, చింతకుంట, శాంతినగర్, పద్మా నగర్, తీగలగుట్టపల్లి, చంద్రపురి కాలనీ తదితర ప్రాంతాల్లో అనేక మంది గిరిజనులు నివసిస్తున్నారని వారి పిల్లలు చదువును ప్రోత్సహిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన రెసిడెన్షియల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్, సిపిఎం నాయకులు రాంపల్లి శ్రీనివాస్, డబుల్ కార్ శ్రీకాంత్, కొయ్యడ అనిల్, బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## తహసీల్దార్‌కు ఘన సత్కారం



**ప్రజాపక్షం/రామడుగు :** ఇటీవల మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన దాసరి రాజమల్లును మాజీ సర్పంచ్ పంజాల జగన్ మోహన్ గౌడ్ , స్వేరోస్ నెట్‌వర్క్ ఇంఛార్జీ జెట్‌పల్లి అనిల్ ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తూరు రాజయ్యతో కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి భారత రాజ్యాంగం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలు అందించాలని తహసీల్దార్‌ను కోరారు.

## అరుణోదయ నాగన్నకు అశ్రు నివాళి

**ప్రజాపక్షం/వీణవంక:** ఉద్యమ గాయకుడు అరుణోదయ నాగన్న గత నాలుగు రోజుల క్రితం అమరుడైన సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి పాటలతో ఆయనకు నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు కోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ నాగన్న గొంతుక ప్రజల కోసమేనని ప్రజా ఉద్యమాల కోసమే తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గసికంటి కుమార్, కోశాధికారి తాటిపల్లి జంపన్న, కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జీ తిప్పబత్తిని రవీందర్, కార్యవర్గ సభ్యులు గాజె సంజీవ్ కుమార్, గడ్డం రామ్ ప్రసాద్, కళాకారులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు కాటమయ్య కిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/రామడుగు :** మండల కేంద్రంలోని గీత కార్మికులకు సోమవారం జిల్లా ఆబ్కారి శాఖ అధికారులు కాటమయ్య కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆబ్కారి శాఖ అధికారులు మాట్లాడుతూ మండంలోని గీత కార్మికులు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండేందుకు కాటమయ్య కిట్లను రక్షణగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులు, ఆబ్కారి శాఖ అధికారులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే లుమినీ-2026

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** కరీంనగర్‌లోని మానేరు విద్యా సంస్థలలో ఫ్రెషర్స్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. లుమినీ2026 పేరిట నిర్వహించిన ఈ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నింపాయి. కొత్తగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతా రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యా సంస్థల్లో లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగు రంగుల దుస్తుల్లో మెరిసిపోతూ ట్రెండీ పాటలకు అదిరేటి స్టెప్పులు వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడికి సత్కారం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** నూతనంగా బిజేపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులుగా జమ్మికుంట పట్టణానికి చెందిన ఆకుల రాజేందర్ నియామకం కాగా సోమవారం జమ్మికుంట బిజేపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుంచి అంచలంచలుగా జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులుగా ఎదిగిన ఆకుల రాజేందర్ ఈ ప్రాంతం నుంచి నాయకులను ప్రోత్సహిస్తూ పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ మాజీ చైర్మన్ కౌన్సిలర్ శ్రీలం శ్రీనివాస్, నాయకులు టంగుటూరి రాజ్‌కుమార్, బచ్చు శివకుమార్, కొమ్ము అశోక్, ఊడుగుల మహేందర్, నసీరుద్దీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు కార్యకర్తలకు స్ఫూర్తి

**ప్రజాపక్షం /ముస్తాబాద్ :** డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం దేశ రాజకీయాల్లో జాతీయవాదానికి బలమైన పునాదులు వేసిన మహానేత డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. దేశ సమైక్యత, జాతీయవాద సిద్ధాంతాల కోసం ఆయన చేసిన



త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించి దేశభక్తి భావజాలానికి రాజకీయ రూపం ఇచ్చిన గొప్ప దార్శనికుడని, ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరు అనే నినాదంతో జమ్మూ–కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి వ్యతిరేకంగా పోరాడి భారత సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, కాసోడి రమేష్, కోలా కృష్ణా, మరుగల వేణు గోపాల్, పప్పుల శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు ధీటి సత్తయ్య, చిర్రం మహేష్, పున్నం అనిల్, దొరగండ్ల చంద్రశేఖర్ , యాదగిరి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్,జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్,ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ప్రజాపక్షం/కొడిమ్యాల :** కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దర్శనం ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. కొడిమ్యాల మండలం అప్పారావుపేట ఆర్‌అండ్‌బీ బ్రిడ్జి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన పోకల మధుకర్ (30), తన స్నేహితుడు యశోద అనిల్‌తో కలిసి టీవీఎస్ జూపిటర్‌పై వస్తుండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన టవేరా వాహనం ఢీకొట్టింది. దీంతో మధుకర్ వాహనం పై నుంచి ఎగిరిపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి పోకల భూమయ్య ఫిర్యాదు మేరకు టవేరా డ్రైవర్ జీకూరు తిరుపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## 21వ వార్డులో సర్ ఫారాల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** మెట్‌పల్లి పట్టణంలోని 21వ వార్డు ప్రజలకు సర్ ఫారాల నింపడం, సంబంధిత సేవలను సులభంగా అందించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్‌రావు ఆదేశాలు, మార్గదర్శకత్వంలో 21వ వార్డు కౌన్సిలర్ ఖాజా అజీమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని 21వ వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ సేవలను సులభంగా పొందాలని కౌన్సిలర్ ఖాజా అజీమ్ కోరారు. ప్రజలకు అవసరమైన సేవలను మరింత చేరువ చేయడమే ఈ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ ధాన్యాన్ని దోచుకునే వారిపై ఉక్కుపాదం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రతా పథకాలకు భంగం కలిగిస్తూ, ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించి ప్రజల హక్కులను హరిస్తున్న వారిపై రామగుండం పోలీస్ కమిషనరేట్ రాజీ లేని వైఖరిని అవలంబిస్తోంది. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం కలిగించడమే కాకుండా,ప్రజలకు అందాల్సిన నిత్యావసర ధాన్య సరఫరా వ్యవస్థను దెబ్బతీసే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో, కరీంనగర్ జిల్లా కట్టరాంపూర్‌కు చెందిన బండారి మారుతి (43), కాట్నపల్లిలోని సాయి మహాలక్ష్మి ఇండస్ట్రీస్, సౌభాగ్యలక్ష్మి ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్నర్‌పై ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లైస్ ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్–1980 కింద ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ అమలు చేయబడింది.పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకుసుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రంజిత్‌రావు, సుల్తానాబాద్ సబ్‌ఇన్స్పెక్టర్ చంద్రకుమార్ కరీంనగర్ జిల్లా జైలుకు వెళ్లి,జైలర్ సమక్షంలో నిందితుడికి పీడీ యాక్ట్ ఉత్తర్వులను అందజేసి,అనంతరం చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, 2023–24 రబీ, ఖరీఫ్ సీజన్లలో తెలంగాణ




రాష్ట్ర పౌర సరఫరాల సంస్థతో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకున్న నిందితుడు మొత్తం 11,213.040 మెట్రిక్ టన్నుల వరిని స్వీకరించి, ప్రభుత్వానికి అప్పగించాల్సిన 7,624.867 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందజేయకుండా అక్రమంగా ఇతర రైస్ మిల్లులకు విక్రయించినట్లు తేలింది.ఈ చర్యల వల్ల ప్రభుత్వానికి రూ.27 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది.నిందితుడిపై 2024 నుంచి 2026 వరకు పెద్దపల్లి,కరీంనగర్ జిల్లాల్లో నాలుగు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కేసులో పీడీ యాక్ట్ అమలుకు కృషి చేసిన పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్‌రావు,ఎస్సై చంద్రకుమార్‌లను, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

**ప్రజాపక్షం/కోరుట్ల :** మనుషులకు మేలు చేయడంతో పాటు హాని కలిగించడంలో కూడా జంతువుల పాత్ర కీలకం.పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం,కోరుట్ల వెటర్నరీ కళాశాల,వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ (VCC) లో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం జరుపుకున్నట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ వెటర్నరీ హాస్పిటల్ ఇంచార్జ్ హెడ్ డాక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ దాసరి శ్రీనివాస్, కోరుట్ల పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.డాక్టర్ దాసరి శ్రీనివాస్,మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధులు అనగా జంతువుల నుండి మనుషులకి మరియు మనుషుల నుండి జంతువులకు సంక్రమించే అంటూ వ్యాధులు అని, 1885 జూలై 6న లూయి పాశ్చర్ అనే ఫ్రెంచ్ శాస్త్రవేత్త పిచ్చికుక్కకాటుకు గురైన తొమ్మిదేళ్ల బాలునికి మొట్టమొదటిసారిగా తాను తయారు చేసిన ఆంటీ రేబిస్ టీకా వేసి సఫలీకృతులు అయ్యారు. అందుచేత ప్రతి యేడాది జులై 6వ తేదీన వరల్డ్ జూనోసిస్ డేగా



నిర్వహించు కోవడం ఆనవాయితీగా వస్తోంది అని తెలిపారు.అంతేకాకుండా జంతువులలో రేబిస్ వ్యాధి నివారణకు సకాలంలో వ్యాక్సిన్ ఇప్పించకపోతే ప్రాణానికే ప్రమాదం అని తెలియజేసారు.చెడిపోయిన అపరిశుభ్రమైన పాలు తీసుకోకూడదు. ఈ కార్యక్రమంలో 90 కు పైగా కుక్కలు మరియు పిల్లులకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు మరియు మందుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశాంక్, డాక్టర్ అతిథి లోకవ్య రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ విశాల్, డాక్టర్ మోహిత,కళాశాల అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది మరియు వెటర్నరీ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన ఏ లక్ష్మి తమ గ్రామ నందు ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా పోస్ట్ తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన మహంకాళి వీరమ్మ, గొట్టె లింగమ్మ సర్వే



నెంబర్ 294 నందు ప్రభుత్వం తరపున ఉమ్మడిగా బోర్వెల్ ఏర్పాటు చేయుట గురించి దరఖాస్తు చేసుకోగా ఈడీఎస్సీ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ డి.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/ధర్మపురి :** అణగారిన వర్గాల అభ్యున్నతి,సమాన హక్కుల సాధన కోసం దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు.ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మ ణ్ కుమార్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో బాబు జగ్జీవన్ రామ్ విశిష్ట నాయకుడిగా సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా నిలిచారని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష సేవలందించిన వ్యక్తి అని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సామాజిక సమానత్వం,అభివృద్ధి దిశగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్,ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుముల లక్ష్మ ణ్,వేముల రాజేష్,ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింహులు,కౌన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్,సంగి ఆనంద్,వొజ్జల లక్ష్మ ణ్,నాయకులు ఎస్.ప్రసాద్,జె.సుముఖ్,తిరుపతి,పోచయ్య,రమేష్,దోనూర్,నేరెళ్ల గ్రామ సర్పంచులు దాసరి పురుషోత్తం,కాసారపు బాలాగౌడ్,తదితరులు పాల్గొన్నారు

## మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

**ప్రజాపక్షం/ముత్తారం :** సొంత ఇల్లు లేని తమ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన మడుపు మానస రమేష్ అనే బాధితులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నారు.లక్కారంగ్రామంలో ఎన్నో ఏళ్లుగా నివాసయోగ్యమైన సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన తమకు ఇల్లు మంజూరు అయ్యేలా మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. తమ పరిస్థితిని పరిశీలించి, తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.పేదల సొంతింటి కల నెరవేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి తోడ్పాటునందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సివిల్ డిపార్ట్మెంట్ వాల్వ్ ఆపరేటర్లకు ప్రమోషన్ ఆర్డర్ల పంపిణీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ లో వాల్వ్ ఆపరేటర్ గా యాక్టింగ్ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వాల్వ్ ఆపరేటర్ ప్రమోషన్ ఆర్డర్లను సివిల్ డిపార్ట్మెంట్ డిజియం వరప్రసాద్, గుర్తింపు సంఘం ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ పిట్ సెక్రటరీ దాసరి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.యాక్టింగ్ డ్యూటీ చేస్తున్న కార్మికులకు గుర్తింపు దక్కినందుకు కార్మికులు, యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముగ్గురు కి ఆఫీస్ ఆర్డర్‌లు రాగా, జనరల్ అసిస్టెంట్ ప్రేమలత కు ఆర్డర్ కాఫీ ఇవ్వడం జరిగిందని, ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రవీణ్, సూపర్వైజర్ రవికుమార్, ఏఐటియుసి రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు బిట్టి వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు బొల్లి శ్రీనివాస్,అటికేటి రాజు,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా టిపిఎస్ స్కూల్స్

**ప్రజాపక్షం/మల్లాపూర్:** ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సాతారం గ్రామంలో చేపట్టబోయే తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థలాన్ని, మౌలిక వసతులను పరిశీలించారు.నిర్ణయం గడువులో స్కూల్ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.వీరి వెంట గ్రామ సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్,మాజీ సర్పంచ్ సుమలత రాజేష్,పంచాయతీ కార్యదర్శి వినోద్,ఇంచార్జ్ ఎంఈఓ దామోదర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు,శేషగిరి భూమేశ్వర్,గ్రామస్తులు, ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్జిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 144 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజావాణి కి వచ్చే దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. హైదరాబాద్ లో నిర్వహించే ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిశీలించి.. పరిష్కరించాలని సూచించారు.

**సిరిసిల్ల, వేములవాడ లో..**

సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సిరిసిల్ల ప్రజావాణికి 4, వేములవాడ ప్రజావాణికి రెండు దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందించి.. పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ఇంటికే వెళ్లి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, వర్ష కొండ, ములారాంపూర్, బర్తిపూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, గొడూర్, ఇబ్రహీంపట్నం గ్రామాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన 18 మంది లబ్ధిదారులకు రూ.6.14 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ సమీపంలో నిర్వహించిన స్వర్గీయ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్‌పై వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం/జగిత్యాల :** విధి నిర్వహణలో అప్రమత్తత, వేగవంతమైన స్పందన, మానవీయ దృక్పథంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన మల్యాల పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి , వేణులను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలను గుర్తిస్తూ నగదు రివార్డును ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడడం పోలీసుల అత్యున్నత బాధ్యత అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో స్పందించడం, మానవత్వంతో వ్యవహరించడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. విధి నిర్వహణలో నిబద్ధత, సేవా భావంతో పనిచేసిన కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, వేణులను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, ఇలాంటి సేవలు పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచుతాయని అన్నారు.ఆదివారం సాయంత్రం సమయంలో మల్యాల మండలంలోని నూకపల్లి గ్రామ శివారులో రైల్వే ట్రాక్‌పై ఓ గుర్తుతెలియని వ్యక్తి గాయాలతో పడిఉన్నాడని డయల్100 ద్వారా సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, వేణు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఒక వ్యక్తి మానసిక పరిస్థితి సరిగా లేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు గుర్తించారు. తలకు తీవ్ర గాయమై రైల్వే ట్రాక్‌పైనే పడిఉండటంతో ప్రాణాపాయం ఉన్నట్లు గ్రహించిన పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అతడిని ట్రాక్‌పై నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం ప్రథమ చికిత్స అందిం చి, 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి గాయపడిన వ్యక్తిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.

## చేపల ఉత్పత్తి పెరుగుదలతో మత్స్యకారులకు ఆదాయం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వ పథకాలతో చేపల ఉత్పత్తి పెరుగుదలతో మత్స్యకారులకు ఆదాయం వృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రపంచ బ్యాంక్ బృందం, కేంద్ర ప్రభుత్వ అధికారులు, జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు చైర్మన్ కమిటీ .. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలిశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో మత్స్యకారుల ఆర్థిక వృద్ధికి దోహద పడుతుందని తెలిపారు. దీంతో చేపల ఉత్పత్తి పెరుగుతుందని మత్స్యకారుల సంక్షేమ, అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు.



**క్షేత్రస్థాయిలో పరిశీలన..**

బోయినపల్లి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని బృందం సందర్శించింది. ఉత్పత్తి వివరాలు, ఆదాయం, నిర్వహణ పై అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వరల్డ్ బ్యాంక్ బృందం కమిటీ సభ్యులు జూలియన్ మిలియన్, అనుజా శుక్లా, ఆర్పీ సిలార్డ్, ఇంతిసార్ ఎ. సిద్ధిఖీ, దీపా సుమన్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుతూ బీర్ పూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు,అర్చన చేయనైనది. అనంతరం ఆలయ ప్రాంగాణంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్ ముప్పాళ రాంచందర్ రావు,కోల్వాయి పాక్స్ చైర్మన్ పోల్సాని నవీన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ చిర్ణేని శ్రీనివాస్,మండల సర్పంచులు ఎలమట్ల హరీష్,ఎడ్ల సృజన సుశిన్,శ్రీలత రాజు కుమార్,రంగు లక్ష్మ ణ్,కొనపెల్లి శేఖర్,చల్ల వినోద లక్ష్మ ణ్,చిక్రం మారుతి,బనుక సతీష్,బోడ సాగర్, మసీద్ తిరుపతి,మాజీ సర్పంచులు అజ్మర ప్రభాకర్,చుంచు నరేందర్ శీలం లింగన్న,నాయకులు ఆడేపు రవి కుమార్, ఎనుగంటి జితేందర్,మైదాం గంగారాజం,సంకుటాల జలపతి,చెటిపెల్లి సత్యనారాయణ, బోడ నరేష్,నారపాక అనిల్,పూడూరు గంగరవి, మామిడిపెల్లి రవి చంద్ర, నూర వినోద్, మామిడిపెల్లి రంజిత్,బూస సత్తన్న, పూడూరు మహేష్,అల్లె శ్రీధర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## త్వరలోనే డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు



**ప్రజాపక్షం/ముత్తారం:** ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో త్వరలోనే డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు చేస్తామని పెద్దపల్లి జిల్లా గ్రంధాలయం చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో నూతన గ్రంథాలయాల ఏర్పాటు కోసం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ఆయన ఈ సందర్శన చేపట్టారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి అనువైన స్థలాలను ఆయన పరిశీలించారు.స్థానిక అవసరాలు, విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని వెంటనే నివేదికలు, ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దర్యాపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను సందర్శించి, అక్కడ గ్రంథాలయం ఏర్పాటుకు వీలున్న గదులను, స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథ్హాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ:రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల్లో, విద్యార్థుల్లో పఠన అలవాట్లను పెంచేందుకు ప్రతి మండలంలో గ్రంథాలయాలను బలోపేతం చేస్తోంది. నిధులు రాగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం అని పేర్కొన్నారు.

**యువతకు ఇంటర్నెట్, పుస్తకాల సౌకర్యం కల్పించాలి**

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం : జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఒక గ్రంథాలయం ఉండాలని, యువతకు ఉపయోగపడేలా పుస్తకాలు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జగన్ మోహన్ రావు, ,వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు,పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉద్యోగం రాకపోవడంతో యువతి ఆత్మహత్య

**ప్రజాపక్షం/ధర్మపురి :** ఉద్యోగం రాక ఎదుటి వారి జీవితంతో పోల్చుకుని మనస్తాపంతో యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ధర్మపురి ఎస్సై గురుక మహేష్ కథనం ప్రకారం జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం గాదెపెల్లి గ్రామానికి చెందిన అర్గుల లలిత (29) కు 2020 లో వివాహం జరిగింది.పీజీ వరకు చదువుకున్న ఆమె ఉద్యోగం కోసం పలుమార్లు ప్రయత్నించినప్పటికీ ఉద్యోగం దొరకలేదు. తనతోపాటు చదువుకున్న వారు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడటంతో వారితో తన జీవితాన్ని పోల్చుకుని మానసిక ఆందోళనకు గురైంది.ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన లలిత సోమవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో తన ఇంటికి సమీపంలోని మంచినీటి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి తల్లి లింగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** పోలీసు సిబ్బంది సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకొని విధి నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితె అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంల పోలీసు సిబ్బందికి మంజూరైన రెయిన్ కోట్స్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నుండి మంజూరు అయిన రెయిన్ కోట్స్‌ను పోలీస్ సిబ్బందికి అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్ ,మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్, గుండెకర్ల లక్ష్మణ్ సీనియర్ నాయకులు సురావు వెంకట్ ,రేగుల పరుశురాం కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్, మండల ఉపాధ్యక్షులు ఎరు గోక్కుల రమేష్, తిప్పర వేణి రాజు మండల కార్యదర్శి సంజీవరెడ్డి నాయకులు పల్లెబోయిన శేఖర్, పెరంగని మల్లేశం, పోచంపల్లి భాను, కంసాని రాము, చింతకుంట నరసయ్య దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన ప్రముఖ వాణిజ్య వేత్త ఎర్ర తిరుపతి ,అన్న వేణి లక్ష్మ ణ్ మృతి చెందడంతో వాళ్ల నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట జలంధర్ ,సత్యం, హన్మాండ్లు,మాధవరావు ,కిషన్,మారంపల్లి బాబు,గంగారెడ్డి,లింగారెడ్డి,జలంధర్,వెంకటేష్, పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల కొత్త బస్ స్టాండ్ వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసారు. అనంతరం మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి,నాయకులు గిరి నాగ భూషణం, అడువాల జ్యోతి లక్ష్మ న్,గట్టు సతీష్,తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో 32 ఫిర్యాదుల స్వీకరణ : సిపి



ప్రజాపక్షం/నిజామాబాద్ : ప్రజలు నిర్భయంగా 3వ వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని సీపీ సాయిచైతన్య తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సీపీ సాయిచైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ఫిర్యాదుదారుల నుండి 32 అర్జీలు స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పిఎస్‌ల ఎస్హెచ్ఓలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రజా సమస్యల పై ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు

## పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ : మండలంలోని గోన్‌గొప్పుల ప్రాథమిక పాఠశాలలో సోమవారం లక్ష్మీ చేయూత సేవ సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఫ్రీ ప్రైమరీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు. త్వరలోనే పాఠశాలకు జిరాక్స్ మిషన్ ను కూడా అందజేస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీ చేయూత సేవ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి శ్రీనివాస్, క్యాషియర్ లక్ష్మణ్, శ్యామ్‌కుమార్, సర్పంచ్ చరణ్‌గౌడ్, భూమేశ్వర్, భోజాగౌడ్, భూమేష్, ప్రధానోపాధ్యాయులు అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 32 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : ప్రజలు స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని చట్ట ప్ర కారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. నేటి ప్రజావాణికి 32 ఫిర్యాదులను స్వీకరించారు.

## విద్యార్థులతో పనులు చేయిస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరపాలి



ప్రజాపక్షం/వాంకిడి: వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం పేరుతో విద్యార్థులతో విద్యేతర పనులు చేయించారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం సందర్భంగా విద్యార్థులతో వారి వయస్సుకు మించిన శారీరక శ్రమతో కూడిన పనులు చేయించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై వివరణ కోరిన ఒక మీడియా ప్రతినిధితో సంబంధిత ఉపాధ్యాయుడు అనుచితంగా మాట్లాడారని, మా బడి... మా ఇష్టం అంటూ వ్యాఖ్యానించారని విమర్శలు వస్తున్నాయి. పిల్లలను చదువు కోసం పాఠశాలకు పంపిస్తే, ఇలాంటి పనులు చేయించడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాల వాతావరణం పిల్లల అభ్యాసానికి అనుకూలంగా, భద్రంగా ఉండాలని, పిల్లల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించకూడదని విద్యా నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఆరోపణలు నిజమా కాదా అనే అంశంపై ఉన్నతాధికారులు నిష్పక్షికంగా విచారణ జరిపి నివేదిక విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అంబులెన్స్‌లోనే గర్భిణీ సుఖ ప్రసవం



ప్రజాపక్షం/జన్నారం : జన్నారం మండలంలోని సింగరాయిపేట గ్రామానికి చెందిన శ్రీలత సోమవారం తెల్లవారుజామున 108 అంబులెన్స్‌లోనే పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. లక్సెట్టిపేట సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో అత్యవసర వైద్య సిబ్బంది అంబులెన్స్‌ను నిలిపి ప్రసవం చేశారు. గ్రామానికి చెందిన శ్రీలతకు పురిటి నొప్పులు రావడంతో ఆశా కార్యకర్త తిరుమల వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న సిబ్బంది ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా తెల్లవారుజామున 3:35 గంటలకు నొప్పులు ఎక్కువయ్యాయి. దాంతో 108 సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి సుఖ ప్రసవం చేయించారు. అనంతరం తల్లి, నవజాత శిశువును లక్సెట్టిపేట సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ ప్రసవాన్ని సమర్థవంతంగా నిర్వహించిన 108 అత్యవసర వైద్య సిబ్బంది ఈఎంటి రమేష్, పైలట్ రఫీక్‌ను స్థానికులు అభినందించారు.

## వర్షాకాల వ్యాధులపై విస్తృత అవగాహన



ప్రజాపక్షం/వాంకిడి: రాపిడ్ ఫీవర్ సర్వే కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండలంలోని చౌపన్‌గూడ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల, ఖానాపూర్ గ్రామాల్లో సోమవారం ఇంటింటి సర్వే, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికున్‌గున్యా, మెదడువాపు వంటి వ్యాధులు వ్యాపిస్తాయని వైద్య సిబ్బంది వివరించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమతెరలు ఉపయోగించాలని, ఆరోగ్య సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మొత్తం 73 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఇద్దరి నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్, ఏఎన్ఎమ్ గోదుబాయి, ఆశా కార్యకర్త జంగుబాయి పాల్గొన్నారు.

## మత్స్యకారుల చెరువును తిరిగి అప్పగించాలి



ప్రజాపక్షం/జన్నారం : జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన మత్స్యకారుల జీవనాధారమైన రామ్‌రెడ్డి కుంట చెరువును ఆక్రమణదారుల నుండి రక్షించి, తిరిగి సొసైటీకి అప్పగించాలని బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కిష్టాపూర్ ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ ప్రతినిధులు సోమవారం స్థానిక తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో 1974లో ఏర్పాటైన ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ పరిధిలోని రామ్‌రెడ్డి కుంటను కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. చేపల వేట జీవనోపాధిగా ఉన్న మత్స్యకారుల హక్కులను హరించడమే కాకుండా, సొసైటీ సభ్యులపై అక్రమ కేసులు నమోదు చేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. చెరువును ఆక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకొని, మత్స్యకారులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ శాఖపురం రవి, కునారపు భీమరాజు, కునారపు చంద్రయ్య, తోకల సాయి, తోకల మనీష్ పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు ఆర్‌టిసి బస్సు

మాజీ డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు



ప్రజాపక్షం / రెబ్బెన: మండలంలోని గంగాపూర్, తుంగేడ, మద్దావాయిగూడ మారుమూల గ్రామాలకు ప్రజల కోరిక మేరకు ఆర్‌టిసి అధికారులు బస్సు సౌకర్యం కల్పించారు. తుంగేడలో మాజీ డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు పచ్చజెండా ఊపి బస్సును ప్రారంభించారు. చాలా సంవత్సరాల తర్వాత బస్సు సౌకర్యం కల్పించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఆర్‌టిసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఏ మెంబర్ లావుడ్య రమేష్, సర్పంచ్ వెంకటేశం చారి, నాయకులు దుర్గం మహేష్, నగరం భీంరావ్, మాజీ సర్పంచులు పర్వతాలు, ముంజం రవీందర్, పల్లె రాజేశ్వర్ రావు, టౌన్ అధ్యక్షులు వనమాల మురళీ, పుదారి హరీష్, దొంగ్రి నిలయ్య, యువనేత సోనాలే సంతోష్ బాబు, బామినీ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగళపహాడ్ గ్రామంలో సోమవారం భారత స్వాతంత్ర్య సమరయోధుడు ప్రముఖ దళిత నాయకులు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వీణా శ్రీనివాస్, గ్రామస్తులు, నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధ పోశెట్టి మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుద్ధ పోశెట్టితో పాటు సంతోష్ గౌడ్, చేపూర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ బట్టు బాబయ్య, డి.పోశెట్టి, బూరెడి జయరాం, జయరాం, వినోద్, షేక్ అజ్మీర్, బాల రాజ్, శ్రీనివాస్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్‌గా గోర్గంటి కిరణ్

ప్రజాపక్షం/నిజాంసాగర్: జుక్కల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్‌గా కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ బాలరాజు ఆధ్వర్యంలో గాలీపూర్ సర్పంచు గోర్గంటి కిరణ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు, డీసీసీ చైర్మెన్ ఏలే మల్లికార్జున్‌ల చేతుల మీదుగా నియామకపత్రాన్ని సోమవారం అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు గోర్గంటి కిరణ్‌ను అభినందిస్తూ పార్టీ అభ్యున్నతికి, ఎస్సీ వర్గాల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. డీసీసీ చైర్మెన్ ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు

సర్పంచ్ ఆలూరి సంపత్

ప్రజాపక్షం /కోటపల్లి: కోటపల్లి గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి) ప్రత్యేక గ్రామసభ, మహిళా గ్రామసభను సోమవారం గ్రామ సర్పంచ్ ఆలూరి సంపత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగు నీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు, విద్య, ఆరోగ్యం, ఉపాధి, పచ్చదనం, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి వార్షిక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని ప్రణాళికలో చేర్చేందుకు ప్రజల నుంచి సూచనలు స్వీకరించామన్నారు. మహిళా గ్రామసభలో మహిళా సాధికారత, ఆరోగ్యం, భద్రత, జీవనోపాధి, స్వయం సహాయక సంఘాల అభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఇందిరా క్రాంతి పథం సిబ్బంది, స్వయం సహాయక సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దర్యాపూర్ ఆదర్శ పాఠశాలను సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సోమవారం దర్యాపూర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల,జూనియర్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా. సంతోష్ కుమార్ కేసరి చైర్మన్‌కు ఘన స్వాగతం పలికారు.అనంతరం పాఠశాల గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన తెలుగు,ఆంగ్ల పుస్తకాలు,సైన్స్ జర్నల్స్,పోటీ పరీక్షల పుస్తకాలు,మ్యాగజైన్లు, వార్తాపత్రికలు,డిజిటల్ వనరులను సమకూర్చాలని, అలాగే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ సెల్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ వినతిపత్రంపై చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సానుకూలంగా స్పందించారు.పాఠశాల గ్రంథాలయ అభివృద్ధితో పాటు, కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ సెల్ ఏర్పాటుకు తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించాలని సూచిస్తూ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో పాటు పాల్గొన్నారు.

## సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే



ప్రజాపక్షం/నిజాంసాగర్: జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆయా సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్‌లో ఎమ్మెల్యే మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు తోడ్పడాలని పిలుపునిచ్చారు. జన్మదిన వేడుకలను సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ చైర్మెన్ ఏలే మల్లికార్జున్ పాల్గొని మొక్కలు నాటగా మద్నూర్ మండలం సలాబత్‌పూర్ హనుమాన్ మందిరంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు.

## వద్యాట్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వద్యాట్ గ్రామంలో సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గంగుల నవీన్, కాంగ్రెస్ పార్టీ మోర్తాడ్ మండల ఉపాధ్యక్షుడు పెండెం శ్రీనివాస్, సదానందం గౌడ్, జిఎం రెడ్డి, డాక్టర్ లింబాద్రి, యాటం విజయ్, నీరడి శ్రీధర్, కత్తి మధుగౌడ్, నక్క నర్సయ్య, కత్తి గంగాధర్ గౌడ్, బత్తిరి రాజేశ్వర్, కత్తి నారాయణ, దొనగిరి శేఖర్, శంకర్ గౌడ్, కత్తి గోవర్ధన్ గౌడ్, ఆర్మూర్ హన్మండ్లు, అల్లూరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వంట సహాయకురాలికై దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి: నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్‌లో వంట సహాయకురాలి కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మోడల్ స్కూల్ హాస్టల్‌లో వంట సహాయకురాలి ఒక పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఏడవ తరగతి అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు, జూలై 8వ తేది సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ వెల్ఫేర్ హై స్కూల్ హాస్టల్‌ల్లో ఈ దరఖాస్తులను ఇవ్వాలని, పూర్తి వివరాల కోసం కేర్ , వార్డెన్ శిరీష 9494565156 నంబర్‌కు సంప్రదించాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

## నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**



ప్రజాపక్షం/నస్పూర్ : జిల్లాలో ఈ నెల 13న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రికలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 930 అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న 1,58,480 మంది పిల్లలకు ఆశా కార్యకర్తల ద్వారా ఈ మాత్రలను తినిపించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. విద్యాశాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్, జిల్లా సంక్షేమ శాఖల సమన్వయంతో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక ఎదుగుదల మందగించడానికి నులిపురుగులే కారణమని, వీటి నిర్మూలనకు మాత్రలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం టాబ్లెట్, రెండు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడిచేసి తాగించాలని, మూడు నుంచి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఒక టాబ్లెట్‌ను చప్పరించి తినిపించాలని సూచించారు. ఈ మాత్రలు పూర్తిగా సురక్షితమైనవని, కేంద్రాల్లోనే తినిపించాలని, ఇంటికి ఇవ్వకూడదని చెప్పారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పిల్లలకు మాత్రలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ భీష్మ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రవి, డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అరుణశ్రీ, డాక్టర్ అనిల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, రషీద్, ఆర్‌ఎస్ పద్మ, డిపిఓ ప్రశాంతి, సుమన్, సురేందర్, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రియుడి మోజులో పడి భర్తను హత్య చేసిన భార్య

ప్రజాపక్షం/నిజామాబాద్ : వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన భార్య కట్టుకున్న భర్తను హత్య చేసిన ఘటన నిజామాబాద్‌లో కలకలం రేపింది. మోపాల్ మండలం న్యాల్‌కల్ గ్రామంలో సంచలనం సృష్టించిన వ్యక్తి హత్య కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో సేకరించిన ఆధారాలు సాంకేతిక సాక్ష్యాలు నిందితుల విచారణలో పోలీసులకు వెలుగులోకి వచ్చిన వివరాలిలా ఉన్నాయి. న్యాల్‌కల్ గ్రామానికి చెందిన ప్రశాంత్ జూన్ 27న గల్ఫ్ నుంచి స్వగ్రామానికి వచ్చాడు. జూన్ 30న తన కుమారుడు మరణించిన విషయం తెలిసిందని, గల్ఫ్ నుంచి ఇంటికి వచ్చిన విషయం కూడా తెలియదని కోడలు సంధ్యపై అనుమానముందని సంధ్యపై అనుమానం ఉందని ఫిర్యాదుదారు దాయిని శ్యామల ఫిర్యాదు ఇవ్వగా ఈ మేరకు ఎస్సై సుస్మిత దర్యాప్తు చేపట్టారు. ప్రశాంత్ భార్య దాయిని సంధ్య (32) కు మిరుగూరి అనిల్‌తో అక్రమ సంబంధం ఉండగా ఈ సంబంధానికి ప్రశాంత్ అడ్డుగా ఉన్నాడని భావించి హత్య చేయాలని సంధ్యతో కలిసి కుట్ర పన్నారని, ఈ కుట్రలో భాగంగా అదే గ్రామానికి చెందిన కంది వెంకటసాయి అలియాస్ బంటి సహకారం కోరగా అతను అంగీకరించాడని, పథకం ప్రకారం జూన్ 29న వెంకట సాయి ప్రశాంత్ ఇంటికి వెళ్లి అతనితో కలిసి మద్యం సేవించారు. సంధ్య ఫోన్ ద్వారా తెలిపినట్లు వెంకటసాయి ప్రశాంత్‌ను దాబాపై నుంచి కిందికి తోసేసాడు. తీవ్రంగా గాయపడినప్పటికీ ప్రశాంత్ మరణించలేదు. అనుమానం రాకుండా సంధ్య వెంకటసాయి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడికి అనిల్ వచ్చి చికిత్స చేయించాడు. అనంతరం రాత్రి సమయంలో అతన్ని వెల్‌నెస్ ఆస్పత్రికి తీసుకెళ్లి అక్కడి నుంచి తిరిగి ఇంటికి తీసుకవచ్చారని అనిల్ ప్రోత్సాహంతో సంధ్య తన వద్ద ముందుగా దాచి పెట్టుకున్న మత్తు ఇంజక్షన్లు, మత్తు మాత్రలతో తయారుచేసిన ఇంజక్షన్, టాయిలెట్ క్లీనర్‌ను ప్రశాంత్ చేతికి ఉన్న క్యాన్యులా ద్వారా ఎక్కించి మంచంపై నుంచి కిందకు తోసివేసి హత్య చేసినట్లు విచారణ తేలిందని దర్యాప్తులో నిందితులు తమ ప్రమేయం ఉందని స్వచ్ఛందంగా అంగీకరించటంతో సిఐ సౌత్ రూరల్ సురేష్‌కుమార్ అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా ఈ విషయం సోమవారం బయటకు రావటం విశేషం.

## ఫీజు బకాయిలు రూ. 8 వేల కోట్లు చెల్లించాలి

**ఐక్య విద్యార్థి సంఘాల నాయకుడు చిప్పకుర్తి శ్రీనివాస్**



ప్రజాపక్షం/మంచిర్యాల: గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐక్య విద్యార్థి సంఘాల నాయకుడు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల హామీలను విస్మరించి విద్యార్థుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి సంఘం నాయకుడు రేగుంట క్రాంతి కుమార్, నేషనల్ స్టూడెంట్స్ కాంగ్రెస్ నాయకుడు బచ్చలి అభిరామ్, విద్యార్థులు కిరణ్, అనిల్, స్వామి, జంగు పాల్గొన్నారు.

## జైతాపూర్‌లో వైభవంగా వన మహోత్సవం

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు, అధికారులు వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నాగుల రాజుగౌడ్, స్థానిక పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిధిలోని పలు ప్రధాన ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగుల రాజుగౌడ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, మానవాళి మనుగడకు వృక్షాలే జీవనాధారమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ కేవలం మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని కోరారు. సమృద్ధిగా వనాలు ఉంటేనే సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో గ్రామం సస్యశ్యామలం అవుతుందన్నారు. జైతాపూర్‌ను హరిత గ్రామంగా మార్చేందుకు అందరూ కంకణబద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ హరితోత్సవంలో పంచాయతీ కార్యదర్శి నగేష్, వార్డు సభ్యురాలు నీలా స్రవంతి, ఫీల్డు అసిస్టెంట్ స్వరూపతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అఖండ భారతావనికి పునాదులు వేసిన వ్యక్తి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : అఖండ భారతావనికి పునాదులు వేసిన మహా వ్యక్తి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అన్నారు. సోమవారం బిజెపి జిల్లా కార్యాలయంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అతి పిన్న వయసులోనే విశ్వవిద్యాలయ ఉపకులపతిగా నియామకమైన గొప్ప మేధావి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు. ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని అన్న ఆయన ఆశయం ఆర్టికల్ 370 రద్దుతో సాకారమైందన్నారు. కార్యక్రమంలో గద్దె భూమన్న, పోతన్‌కర్ లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ, ప్రమోద్ కుమార్, నిమ్మల శ్రీనివాసు, రాంచందర్, జ్యోతి, ఉప్పు సునిత, వరలక్ష్మి, వైష్ణవి, బిలోజి నాయక్, పుట్ట నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విఓ భవనానికి శంకుస్థాపన



ప్రజాపక్షం/జైనూర్: మండలంలోని పవర్‌గూడా గ్రామపంచాయతీలో విఓ భవన నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ తొడసం రాజేందర్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు ఒకే చోట అందుబాటులో ఉండేలా విఓ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధిక నిధులతో విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలి




ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీలకు అధిక నిధులిచ్చి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. సోమవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక టియులోని ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థులతో నిరసన తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని హామీనిచ్చి విద్యారంగాన్ని విస్మరించటం సబబు కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను 27 వేల నుండి 4 వేలకు కుదించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే ఈ నెల 10న నిర్వహించే కేజీ టు పీజీ బంద్‌కు మూల్యం చెల్లించుకోక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాయకులు రఘురాం,అనిల్‌కుమార్, అనిల్, నిరంజన్, చందు, భార్గవి, నితిన్, నవీన్, కృష్ణ, అజయ్, త్రిశాంత్ పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం

### అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లతో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పురోగతిపై సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుంచి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్ల వివరాలు నమోదు చేసిన తర్వాత తిరిగి తీసుకొని సంబంధిత బిఎల్ఓ యాప్ లో డిజిటలైజేషన్ చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల నమోదుకు వాలంటీర్లను ఉపయోగిం చుకొని ఓటర్లకు సహాయ పడాలని తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఈ నెల 20 వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డిజిటలైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని, సూచించారు.

**ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేస్తాం..**

భారత ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఎస్ ఐ ఆర్ లక్ష్యం పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 99.3 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. బీ ఎల్ ఓ లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ గడువు లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయించామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితారెడ్డి, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొండగట్టు అంజన్న జ్యేష్ఠాభిషేకం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్ల రసాలతో పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారిని విశేషంగా 108 కలశాలను అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి,అధికారులు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వనజ సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వనజ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ మేరకు విద్యార్థులు, వంట సిబ్బంది, సానిటరీ సిబ్బందికి సాధారణ ఆరోగ్య పరీక్షలు,రక్త పరీక్షలు చేశారు.అనంతరం డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విరేచనాలు, ఫ్లూ తదితర సీజనల్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,హెల్త్ ఎడ్యుకేటర్ తులసి రమణ,ఎం ఎల్ హెచ్ పి గణేష్,ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్దండి పూజారి అదృశ్యం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో ఆలయ పూజారిగా సేవలందిస్తున్న కులకర్ణి ప్రాణవ నరహరి (26) ఆదివారం సాయంత్రం రామాలయంలో పూజలకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మెదక్‌కు చెందిన నరహరి గత ఐదేళ్లుగా ఎర్దండి లోని అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ గంగామాత, రామాలయాల్లో పురోహిత సేవలు నిర్వహిస్తున్నాడు. తండ్రి దత్తాత్రేయ కులకర్ణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## మీ బూత్-మీ బాధ్యత



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సోమవారం రోజున గోదావరిఖనిలోని గంగ నగర్ పట్టణ అధ్యక్షులు అచ్చ వేణు అధ్యక్షతన 5వ డివిజన్ బూత్ లెవెల్ ఏజెంట్ల (BLA)సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ హాజరై, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియపై బి ఎల్ ఎ లకు సమగ్ర అవగాహన కల్పించారు.ఓటర్ల వివరాల నమోదు,మార్పులు,ప్రతి అర్హులైన ఓటరు జాబితాలో పేరు ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి బూత్ స్థాయిలో పార్టీ నాయకులు,బి ఎల్ ఏ లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు,బి ఎల్ ఏల పాత్ర అత్యంత కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.సమావేశం అనంతరం బి ఎల్ ఏలకు రామగుండం నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ ఐడి కార్డులను అందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకురాలు,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి,5వ డివిజన్ ఇంచార్జి సకినాల ప్రతాప్ ,మాజీ కార్పొరేటర్ నారాయణదాసు మారుతి ,అల్లం ఐలయ్య మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన అధ్యయనోత్సవాలు



**ప్రజా పక్షం/వేములవాడ:** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో లోకకళ్యాణార్థం జూలై 2 నుండి జూలై 6 వరకు నిర్వహించిన అధ్యయనోత్సవాలు, శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణోత్సవం – భక్తోత్సవం సోమవారం అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి స్వామివారికి పంచోపనిషత్ మంత్రాలతో అభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి తొళ్లెర్కం, ద్రావిడ వేదపారాయణం, నీరాజనం, మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం11 గంటలకు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి దివ్య కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, సదస్యం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి 8 గంటలకు ఏకాంత సేవతో ఐదు రోజుల ఉత్సవాలు సంపూర్ణంగా ముగిశాయి. ఈ దివ్య కళ్యాణ మహోత్సవానికి కన్యాదాతలుగా శ్రీ భాను ఆచార్య – క్రాంతి దంపతులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట ఏఈవో శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు నరేందర్, ఆలయ ఇన్‌చార్జి స్థానాచార్యులు, ఆలయ అర్చకులు, వేదపండితులు, వైష్ణవ అర్చకులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఉత్సవాలకు హాజరై స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### జిల్లా ఎస్పి మహేష్ బి.గితే



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 32 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

# నిత్యాన్నదాన ట్రస్టుకు 11 లక్షల విరాళం



**ప్రజా పక్షం/వేములవాడ:** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదాన ట్రస్టుకు హనుమకొండ జిల్లా పరకాలకు చెందిన చంద్రమౌళి – కమల దంపతులు11 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు. దేవస్థానం పీఆర్వో కార్యాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో ఎల్. రమాదేవికి చెక్కు రూపంలో విరాళాన్ని అందించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వారికి స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రోటోకాల్ అధికారి అశోక్ కుమార్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అన్నదానం మహాదానం అనే సనాతన ధర్మ సూత్రాన్ని ఆచరిస్తూ నిత్యాన్నదాన ట్రస్టుకు ఉదారంగా విరాళం అందించిన దాతలను ఆలయ అధికారులు అభినందించి, స్వామివారి అనుగ్రహం కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## మహనీయుల ఆశయ సాధన కోసం నేటి యువత కృషి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** మహనీయులు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలనీ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.సోమవారం రోజునబాబు జగ్జీవన్ రావు 40వ వర్ధంతి సందర్బంగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి  గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు స్వాతంత్ర్య పోరాటంలోనే కాకుండా స్వాతంత్ర్యం అనంతరం కూడా భారతదేశ నిర్మాణంలో భాగస్వాములుగా పని చేశారని అన్నారు. సమాజంలో అంటారనితనం నిర్మూలన, కుల వివక్షపై పోరాడారని తెలిపారు. వారి ఆశయాల సాధన కోసం అందరూ పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారుతి,దొమ్మేటి వాసు,నీరటి శ్రీనివాస్,కోడి రామకృష్ణ,పాలడుగుల కనకరాజ్,శ్రావణ్, సట్టు శ్రీనివాస్,కర్రావుల రామరాజు,హరిక్రిష్ణ,వెంకటేష్,చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చిన జగ్జీవన్ రామ్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేసిన కాలంలో కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు తీసుకువచ్చిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కే దక్కుతుందని గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణ కేంద్రంలో నీ గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగుల సత్యనారాయణ గౌడ్, సూర దేవరాజు లు మాట్లాడారు. బాబు జగ్జీవన్ రామ్ రాజకీయ ప్రస్థానం దేశ చరిత్రలోనే చిరస్మరణీయమైనదని కొనియాడారు. బీహార్ రాష్ట్రంలో మొదటి సారి ఎమ్మెల్యేగా, ఆ తర్వాత ఎంపీగా ఎన్నికై, సుదీర్ఘ కాలం పాటు దేశానికి సేవలందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, ఆర్టీఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, బొద్దుల శ్రీనివాస్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగుల జగన్, కొలనూరి రమాదేవి, కత్తెర దేవదాసు, రాము, మంగ కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి నీళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషిచేసి కాళేశ్వరం ప్రాజెక్టు ను నిర్మించారని, కాళేశ్వరం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో రైతులను అన్ని విధాల ఆదుకున్నారని, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం రోజున స్థానిక బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, ఒకవైపు రైతాంగం తీవ్ర కరువుతో నీళ్లు లేక ఇబ్బంది పడుతుంటే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి లక్ష క్యూసెక్కుల నీళ్లను సముద్రపాలు చేస్తున్నారని మండిపడ్డారు. కన్నెపల్లి నుండి రిజర్వాయర్లలో వెంటనే నీళ్లను



పంపింగ్ చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రోజున పార్టీ వ్యవస్థాపకులు కేటీఆర్ కన్నెపల్లిని సందర్శించారని,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష క్యూసెక్కుల నీళ్లను సముద్రపాలు చేస్తూ, రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని,వెంటనే రిజర్వాయర్లలో నీళ్లు మళ్లించకుంటే లక్ష మందితో కన్నెపల్లి పంప్ హౌస్ ను ముట్టడిస్తామని హెచ్చరించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు మంచి పేరు వస్తుందనే అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయే ప్రాజెక్టుగా చిత్రీకరిస్తున్నారని, ప్రజలు, రైతులు ఈ విషయం గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితుల దృష్ట్యా కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లను రిజర్వాయర్లతో నింపి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ జెడ్పిటిసి గంట రాములు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్,మోబిన్ బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతపై అవగాహన

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని నల్లగుంటగ్రామంలో సోమవారం వరంగల్ డిసిసి బ్యాంక్, ములుగు శాఖ, వెంకటాపూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో, నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్ హాజరై మాట్లాడుతూ డిసిసి బ్యాంక్ సేవలు వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ కార్తీక్ రెడ్డి ప్రజలకు బ్యాంక్ ఖాతా,పొదుపు, ఫిక్సిడ్ డిపాజిట్ ప్రాముఖ్యత, పిఎంజెజెబివై (ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన), పిఎంఎస్‌బివై (ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన), కేవైసీ, రీ కేవైసీ, అలాగే బ్యాంకు ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తంగళ్ళపల్లి శ్రీధర్, పిఏసిఎస్ సిబ్బంది యాట లింగయ్య, కోటయ్య గ్రామస్తులు నరసింహారెడ్డి, మేర్గు మల్లయ్య, బుర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నడికూడ సబ్ స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలంలోని నడికూడ సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో మంగళవారం పరకాల టౌన్,రూరల్, శాయంపేట, ఆత్మకూరు, దామెర సెక్షన్స్ విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేసినట్లు టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ నాగ ప్రసాద్ తెలిపారు.ఈ లోకల్ కోర్టుల్లో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్పులు,వోల్టేజ్ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్ల మార్పడం, సరఫరా సమస్యలు మొదలగు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్నా హెచ్చు మొత్తంలో గల బిల్లులు,కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని, ఈ ఫిర్యాదులు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 వరకు స్వీకరించబడునని తెలిపారు. వి ద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో దళిత బహుజన పోరాటాలు

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** దేశానికి స్వతంత్రం సిద్ధిస్తే దళిత బహుజనుల బతుకులు బాగుపడతాయని స్వాతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులో పాల్గొన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 40 వ వర్ధంతి ని కాకతీయ యూనివర్సిటీలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, శాంతి సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి దొమ్మాటి ప్రవీణ్ కుమార్, డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్, పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు దుర్గం సారయ్య మాట్లాడుతూ అంటరానితనం పోవాలని కుల వివక్షత పోవాలని సమానత్వం సామాజిక న్యాయం ఏర్పడాలని సేవా దృక్పథంతో దేశానికి సేవ చేసిన బాబు జగ్జీవన్ రావ్ నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. 1986 జులై 6 అమరుడైన జగ్జీవన్ రామ్ రైతు కుటుంబం నుండి వచ్చి వ్యవసాయ శాఖ మంత్రిగా రైల్వే మంత్రిగా, 1977 నుండి 79 వరకు దేశ ఉప ప్రధానిగా పనిచేస్తూ దళిత బహుజనుల పక్షపాతిగా సేవలందించిన గొప్ప నేత అని పేర్కొన్నారు. 1934లో అణగారిన వర్గాల కొరకు సంఘం పెట్టిన సహాస వీరుడు అని, ఆయన ఆశయాల కోసం దళిత బహుజనులు ముస్లిం మైనార్టీలు ప్రజాస్వామిక వాదులు ఐక్య పోరాటాలు చేయాలని అప్పుడే ఘనమైన నివాళులర్పించిన వాళ్లము అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో దుస్స వెంకటేష్, బిగ్గి రాజు, కన్నా, సిహెచ్ కిషన్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

## సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ త్రాగే నీరు, ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ కోరారు. వర్షాకాలంలో కలుషిత నీటి వల్ల విరేచనాలు, టైఫాయిడ్, కామెర్లు వంటి వ్యాధులు, దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటిని తప్పనిసరిగా మరిగించి చల్లార్చిన తర్వాత లేదా శుద్ధి చేసిన నీటినే ఉపయోగించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పిల్లలకు బయట విక్రయించే అపరిశుభ్రమైన, చల్లారిన ఆహార పదార్థాలు ఇవ్వకుండా ఇంట్లో తాజాగా తయారు చేసిన వేడి వేడి ఆహారాన్ని అందించాలని సూచించారు. పాలు, గుడ్లు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు వంటి పోషకాహారాన్ని ప్రతిరోజూ అందించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. భోజనానికి ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం, ఆహార పదార్థాలను మూతపెట్టి ఉంచడం, వీధి ఆహారాన్ని సాధ్యమైనంత వరకు నివారించడం వంటి జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు.జ్వరం, విరేచనాలు, వాంతులు, తీవ్రమైన దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే స్వయంగా మందులు వాడకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా అర్హత కలిగిన వైద్యుడిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ పరిశుభ్రమైన తాగునీరు, సురక్షితమైన ఆహారం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తే సీజనల్ వ్యాధులను చాలా వరకు నివారించవచ్చని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు.

# మీడియా పాయింట్ అధ్యక్షుడికి సన్మానం

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 డివిజన్ కేంద్రంలో సోమవారం వాకర్స్ అసోసియేషన్( పెద్ద చెరువు కట్ట వాకర్స్)నూతనంగా ఎన్నిక కాబడిన హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుక రాజు సదానందం,హసన్ పర్తి చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మాటేటి భాస్కర్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు అరెల్లి వెంకటస్వామి కార్యదర్శి పరుష సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కోశాధికారి కోడెల మురళి ,వాకర్స్ సభ్యులు దాడి సాంబయ్య, జ్ఞానేశ్వర్, జన్ను రవి, గరిగే వెంకటేశ్వర్లు , కోడెల రాజు , తాళ్లపల్లి మధు , పోలం కుమార్, ఎలక్ట్రీషియన్ వెంకన్న, ఎస్టి సాంబయ్య, ఎర్ర సుధాకర్, వెలిగేటి విజేందర్ రెడ్డి ,చీరాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ అధ్యక్షుడు సదానందం మాట్లాడుతూ హసన్ పర్తి వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చాడు. సన్మాన గ్రహీతలు హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిడబ్ల్యుఎంసిలో వేధింపుల ఘటనపై విచారణ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇన్‌వార్డ్ , హౌస్ వార్డ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇన్‌వార్డ్ క్లర్క్ మోటం శృతిపై జరిగిన మానసిక వేధింపులు, అవమానకర ప్రవర్తన, ఆమె ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులైన సహోద్యోగి మర్రి చందన (అటెండర్), సూపరింటెండెంట్ రావుల ఆనంద్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంస్థ) హనుమకొండ,వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, 2026 జూన్ 29న జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై ఎలాంటి మానసిక వేధింపులు, అవమానకర ప్రవర్తన లేదా బెదిరింపులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు భద్రత కల్పించి వారి హక్కులను పరిరక్షించాలని కమిషనర్‌ను కోరారు.అదేవిధంగా, బాధిత ఉద్యోగిని సమస్యను వెంటనే పరిశీలించి, నిష్పాక్షికంగా విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి అనుబంధ సంస్థ) జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మరాజు, జిల్లా సహాయ కార్యదర్శి బొక్క ఏలియా, ఉపాధ్యక్షుడు దామెర రాజు, కోశాధికారి ఎ. ఎల్లస్వామితో పాటు ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట సొసైటీ డైరెక్టర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట సొసైటీ డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కీసరి వెంకటేశ్వర్లును నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుబండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసరి నరేందర్, కొలువుల వెంకటేశ్వర్లు, ముద్రబోయిన రాజు, కాట అఖిల్, స్వామిశెట్టి శేఖర్, కాట రాహుల్, నల్లగొండ వంశీ, కొలువుల ఎల్లయ్య, కొలువుల స్వామి, గుండు రవిరాజ్, బన్నే గణపతి, గుడికందుల శీను, అపరాధపు సుమలత, అందె వినోద, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కారుల సమస్యలు పరిష్కరించాలి

## టిఎంకెఎంకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ డిమాండ్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం 2026–27 సంవత్సరం ఉచిత చేప రొయ్యపిల్లల కొనుగోలుకు ప్రతి మత్స్యసొసైటీ ఖాతాలో నగదు జమచేయాలని, గత 12 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 986 ఎక్స్ గ్రేషియో కేసులకు వెంటనే నగదు కేటాయించి ఆ కుటుంబాలను ఆదుకొవాలని డిమాండ్ చేస్తూ సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా లో టిఎంకెఎంకెఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ సొసైటీలలో సభ్యత్వం లేకుండా మరొక 5 లక్షల మంది మత్స్య వృత్తిలో ఉన్నారని,మత్స్య సంపద ఉత్పత్తికి రాష్ట్రంలో కావాల్సినన్ని జల వనరులు పుష్కలంగా ఉన్నాయి, కానీ రాష్ట్ర మత్స్య శాఖ వద్ద సరైన ప్రణాళిక లేకపోవడం, ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో చాలా చిన్న చూపు చూడడం, పాలకులు మత్స్యశాఖ రాష్ట్ర ఉన్నత అధికారులు మత్స్యకార సంఘాలను మత్స్యకార సొసైటీలను మత్స్య పరిశ్రమ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకపోవడం వలన తగినంత అభివృద్ధి సాధించడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం బడ్జెట్లో బడా పెట్టుబడుదారులకు సంపన్న వర్గాలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి వారి ప్రయోజనాలను కాపాడుతున్నారని విమర్శించారు. మత్స్యకారులు ప్రాణాలను లెక్కచేయకుండా కోట్లాదిమంది ప్రజలకు మంచి పోషక ఆహారాన్ని దేశానికి, రాష్ట్రానికి అందిస్తూ వేల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మత్స్యకారులకు బడ్జెట్ కేటాయింపుల్లో న్యాయంగా రావాల్సిన వాటా దక్కటం లేదని, 2026–27 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల్లో పెండింగ్ ఎక్స్ గ్రేషియోకు చెల్లించాల్సిన 50 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. దేశానికి రాష్ట్రానికి ప్రతి ఏడాది వేలకోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదాయంగా మత్స్యకారులు సంపాదించి పెడుతున్నారు, కోట్లాదిమంది ప్రజలకు మంచి పౌష్టికాహారం అందిస్తున్నారని అన్నారు. గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో 986 మంది మత్స్యకారులు చనిపోయి, ఆ కుటుంబాలు ఎక్స్‌గ్రేషియో రాకుండా ఉండి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని,మత్స్యకారులంటే ప్రభుత్వాలకు పాలకులకు అధికారులకు ఎంత చిన్నచూపు ఈ ఘటనను బట్టి మాకు అర్థం అవుతుందని,కావున మత్స్యకారులకు న్యాయం చేయాలని గొడుగు వెంకట్ డిమాండ్ చేసారు. ఈ ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందచేయగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిఎంకెఎంకెఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జునాగరి దుర్గయ్య, జిల్లా కమిటీ సభ్యులు కట్ల నర్సింగరావు, బైరి రాజ్ కుమార్, కిన్నెర గోపి, పిల్లి శ్రీనివాస్, పిల్లి సారయ్య, బుర్ర సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.